క్లుప్తంగా


నరసాపురంలో హోమ్ ఓటింగ్ ప్రారంభం



మల్లవరంలంకలో ఓటు వేస్తున్న వికలాంగురాలు

నరసాపురం రూరల్: మండలంలో హోం వోటింగ్ పక్రియ శనివారం ప్రారంభమైంది. ఫారం–12డీ ద్వారా హోమ్ ఓటింగ్‌కు దరఖాస్తు చేసుకున్న ఓటర్లు ఇంటికి ఎన్నికల యంత్రాంగం వెళ్లి ఓట్లు వేయించుకున్నారు. 85 ఏళ్ల నిండిన వృద్ధులు, వికలాంగులు, అనారోగ్యంతో బాధపడుతూ మంచానికే పరిమితమైన వారికి హోమ్ ఓటింగ్‌కు అవకాశం ఇచ్చారు. దీంతో పీఓ, ఏపీఓ, పోలీసు సిబ్బంది సహకారంతో దరఖాస్తు చేసుకున్న వాళ్ల ఇంటికి వెళ్లి ఓటు హక్కును వినియోగించుకునే అవకాశాన్ని కల్పించారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి అచ్యుత్‌అంబరీష్, జిల్లా కలెక్టర్‌తో కలిసి రుస్తుంబాద గ్రామంలో జరిగిన హోమ్ ఓటింగ్ పక్రియను పరిశీలించారు. నరసాపురం పట్టణంలో రెండు టీంలు, నరసాపురం మండలంలో రెండు టీంలు ఈ ఎన్నికల నిర్వహణ పక్రియలో పాల్గొన్నాయి.

వేములదీవి వెంకన్నకు ప్రత్యేక పూజలు



నరసాపురం రూరల్ : మండలంలోని కాపులకొడపలో ఉన్న శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామిని వైభవ వేంకటేశ్వరునిగా పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ పూజారి పెద్దింటి అరుణ్‌కుమార్ ఆచార్యులు ఆధ్వర్యంలో వైదిక కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు స్వామి వారి దర్శనానికి అనుమతించారు. అనంతరం ఆలయ ఆవరణలో అన్న సమారాధన నిర్వహించారు.



ముత్యాలపల్లిలో నిర్మించిన పాఠశాల భవనం



రామన్నపాలెం పంచాయతీ పీవీ తోటలో అభివృద్ధి చేసిన ఉన్నత పాఠశాల

సర్కారు బడి.. అభివృద్ధి సవ్వడి

కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు



ముత్యాలపల్లిలో టైల్స్‌తో ఏర్పాటు చేసిన ప్రవేశ మార్గం



ముత్యాలపల్లి పాఠశాల ఆవరణలో ఆకట్టుకుంటున్న లాన్

ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన నాడు–నేడు కార్యక్రమంలో పాఠశాలలు నూతన హంగులను సంతరించుకున్నాయి. ఆయా పాఠశాలల విద్యార్థులే ఆశ్చర్యపోయేలా రూపుదిద్దుకోవడంతో అందమైన గుడిలా మారిపోయాయి. మొగల్తూరు మండలంలో ప్రాథమిక పాఠశాలలు 68, ప్రాథమికోన్నత పాఠశాలలు 4, ఉన్నతపాఠశాలలు 10 ఉన్నాయి. నాడు నేడు మొదటి విడతలో మండలంలో 4 ఉన్నత పాఠశాలలు, 1 ప్రా మికోన్నత పాఠశాలలు,23 ప్రాథమిక పాఠశాలలను రూ.4.75కోట్లతో అభివృద్ధి చేశారు. రెండో విడతలో మొగల్తూరు మండలంలోని ప్రాథమిక పాఠశాలలు 45, ప్రాథమికోన్నత పాఠశాలలు, 3 ఉన్నత పాఠశాలలు 6, అంగన్‌వాడీ కేంద్రాలు 10తో పాటు నరసాపురం మున్సిపాలిటీలోని 41 పాఠశాలలు (మొగల్తూరు, నరసాపురం మున్సిపాలిటీ కలిపి మొత్తం పాఠశాలలు 95) రూ.39.70 కోట్లతో అభివృద్ధి చేశారు.

– మొగల్తూరు



ముత్యాలపల్లి పాఠశాలలో ఏర్పాటు చేసిన టాయిలెట్స్



ముత్యాలపల్లి పాఠశాలలో ఆకర్షిస్తున్న లాన్



రామన్నపాలెం పంచాయతీ పీవీ తోటలో నిర్మించిన మరో పాఠశాల భవనం



ముత్యాలపల్లి పాఠశాలలోని తరగతి గదిలో పరీక్షలు రాస్తున్న విద్యార్థులు (ఫైల్)

పేరుపాలెం సౌత్‌లో ఎన్నికల ప్రచారం



పేరుపాలెం సౌత్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

మొగల్తూరు : రాబోయే ఎన్నికల్లో రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి ఎన్నికల్లో పోటీ చేస్తున్న వైఎస్సార్ సీపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వైఎస్సార్ సీపీ నాయకుడు పోతుల రమేష్ ఓటర్లను కోరారు. శనివారం పేరుపాలెం సౌత్ పంచాయతీలోని పలు ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ మనందరికీ మరిన్ని సంక్షేమ పథకాలు అందించాలంటే మన రెండు ఓట్లులో ఒక ఓటును అసెంబ్లీ అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజుకు, మరో ఓటను పార్లమెంట్ అభ్యర్థి గూడూరి ఉమాబాలకు ఫ్యాన్ గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రతి ఇంటికీ పథకాలు అందాలంటే వైఎస్సార్ సీపీ ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో నాయకులు కారమంచి జీవరత్నం, చెన్ను చిన్నమనాయుడు, కోడెళ్లి వెంకట్రావు, మెండు వెంకటరత్నం నాయుడు, కారుమించి కృపాల్, వేగి బాబి తదితరులు పాల్గొన్నారు.

సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల కోసం కొత్త కోర్సులు నేర్చుకోవాలి

నరసాపురం : సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు సాధించాలంటే డిగ్రీ తరువాత విద్యార్థులు కొత్త కోర్సులు నేర్చుకోవాలని హైదరాబాద్‌కు చెందిన వరూత్యస్ కన్సల్టెన్సీ డైరెక్టర్ రాట్నాల రామకృష్ణ సూచించారు. శనివారం వైఎన్ కళాశాల పీజీ సెమినార్ హాల్‌లో నిర్వహించిన సదస్సులో ఆయన పాల్గొన్నారు. కంప్యూటర్‌సైన్స్ డిగ్రీ చదివిన విద్యార్థులు కూడా కొత్త సాఫ్ట్‌వేర్ కోర్సుల్లో తర్ఫీదు తీసుకుంటే మంచి ఉద్యోగ అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు. స్కిల్స్ పెంచుకుని కెరీర్‌లో ముందుకుపోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జీఎస్‌వీఎస్ సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం

చీఫ్ విప్, ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు



యర్రంశెట్టివారిపాలెం గ్రామంలో ఓటర్లను ఓట్లు అభ్యర్థిస్తున్న దృశ్యం

నరసాపురం రూరల్ : మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు సంక్షేమానికి, అభివృద్ధికి ఓటియ్యాలని రాష్ట్రప్రభుత్వ చీఫ్ విప్, స్థానిక ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు అన్నారు. శనివారం నరసాపురం మండలంలోని యర్రంశెట్టివారిపాలెం గ్రామంలోని గుండుబోయినవారి మెరక ప్రాంతం నుంచి గడప గడపకూ తిరుగుతూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తాము వైఎస్సార్ సీపీ వెంటే ఉన్నామంటూ ప్రసాదరాజుకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో పలు చోట్ల ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలు ధర్మం, అధర్మం మధ్య జరుగుతున్నాయని అన్నారు. రాజకీయాలు, కులాలు, మతాలకు అతీతంగా పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించి మంచి చేసిన ప్రభుత్వాన్ని మరోమారు ఆదరించాలన్నారు. ఈ సందర్భంగా ప్రసాదరాజు గడప, గడపకూ వెళ్లి ఓట్లు అభ్యర్థిస్తూ ఎన్నికల ప్రచార కరపత్రాలను అందజేశారు. ప్రతి ఓటరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి నరసాపురం ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, నరసాపురం ఎంపీ అభ్యర్థిగా గూడూరి ఉమాబాలను గెలిపించాలని కోరారు.

నరసాపురంలో ముదునూరి గెలుపు ఖాయం



సత్యనారాయణ

నరసాపురం: నరసాపురంలో అసెంబ్లీ నుంచి ముదునూరి ప్రసాదరాజు మూడోసారి భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని వైఎస్సార్‌సీపీ సీనియర్‌నేత, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు చాగంటి సత్యనారాయణ అన్నారు. నరసాపురంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహించిన ఎన్నికల బహిరంగ సభ కనీవినీ ఓరుగని రీతిలో సక్సెస్ అవ్వడమే అందుకు ఉదాహణ అని చెప్పారు. గతంలో ఎన్నడూలేని విధంగా సభకు మహిళలు, వృద్ధులు, యువకులు హాజరయ్యారని పేర్కొన్నారు. సీఎం సభను చూసి ప్రతిపక్ష కూటమి నేతల్లో భయం పట్టుకుందని చెప్పారు. గత ఐదేళ్ల నుంచి ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు ఓ విజన్‌తో నరసాపురం ప్రాంతాన్ని అభివృద్ధి బాట పట్టించారని చెప్పారు. ఉభయ గోదావరి జిల్లాల వాసుల కల వశిష్ట వారధికి ఓ రూపు తీసుకొచ్చారని చెప్పారు. దేశంలో మూడోదిగా ఆక్వా యూనివర్సిటీ ఏర్పాటు చేయించారని చెప్పారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న బియ్యపుతిప్ప ఫిషింగ్‌హార్బర్ పనులు మొదలు పెట్టించారన్నారు. బ్రిటీష్‌కాలం నుంచి సమస్యగా ఉన్న కాశీపట్నం జమిందారీ భూముల సమస్య, దర్బరేవు కంపెనీ భూముల సమస్య తీర్చారని పేర్కొన్నారు. రూ.4.80 కోట్లతో బస్టాండ్ ఆధునికీకరణ, రూ.13 కోట్లతో 100 పడకల ఏరియా ఆసుపత్రి నిర్మాణం, కాటన్ పార్కు సుందరీకరణ నరసాపురం నియోజకవర్గ చరిత్రలో నిలిచిపోతాయని చెప్పారు. నియోజకవర్గంలో కీలకంగా ఉన్న కాపులు, మత్స్యకారులు ముదునూరి వెంటే ఉన్నారని, కూటమి నేతలు పగటి కలలు కంటున్నారని స్పష్టం చేశారు.

నేడు మొగల్తూరులో ఎన్నికల ప్రచారం

మొగల్తూరు: వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజు ఆదివారం మొగల్తూరులో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు కుక్కల కృష్ణ మోహన్ శనివారం తెలిపారు. ప్రజాశీర్వాద ఎన్నికల ప్రచారంలో భాగంగా స్థానిక పెద్ద పల్లవపాలెం నుంచి ఉదయం 7 గంటల నుంచి ప్రచారం ప్రారంభిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

అభివృద్ధికి అండగా నిలవాలి



8వ వార్డులో ప్రజలను ఓట్లు అభ్యర్థిస్తున్న శారదావాణి



పరసావారిమెరకలో ఓట్లు అభ్యర్థిస్తున్న శ్రీ కృష్ణంరాజు

మొగల్తూరు: ప్రజలందరూ అభివృద్ధికి అండగా నిలిచి వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజును గెలిపించాలని ఆయన కుమారుడు శ్రీ కృష్ణంరాజు ఓటర్లను కోరారు. ప్రజాశీర్వాద ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మండలంలోని కేపీ పాలెం నార్త్ పంచాయతీలోని పరసావారి మెరక, కందులపాటివారిమెరక, దొంగ గూడెం తదితర ప్రాంతాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి సంక్షేమ పథకాలు అందాయా? లేదా? అని అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమంలో సర్పంచ్ కడలి సోంబాబు, ఎంపీటీసీ సభ్యుడు డీవివి సత్యనారాయణ, వైఎస్సార్ సీపీ నాయకులు కర్రి ఏసుబాబు, కె.బాబులు, బొక్కా రాధాకృష్ణ, కందులపాటి రాజేశ్వరరరావు, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కడలి గంగా భవాని, దేవిరెడ్డి మహిమ జ్యోతి, పాలపర్తి ఏసుదాసు, కొల్లాబత్తుల రవికుమార్, తాడి పెద్దిరాజు పాల్గొన్నారు.

నరసాపురం పట్టణంలో..

నరసాపురం: నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ పెద్ద ఎత్తున కొనసాగాలన్నా ప్రభుత్వ పథకాలు ఇంటికే వలంటీర్ల ద్వారా నేరుగా అందాలన్నా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాలని వైఎస్సార్ సీపీ అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజు సతీమణి శారదావాణి ప్రజలకు సూచించారు. శనివారం ఆమె పట్టణంలోని 8వవార్డు ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ఓట్లు అభ్యర్థించారు. ఆమె వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, కౌన్సిలర్లు బర్రి జయరాజు, వైకేఎస్, కావలి నాని, సోమవరాజు భరత్, అడిదల శరత్, ద్వారా భవానీ, కస్తూరి ఇందిరాదేవి తదితరులు ఉన్నారు.

క్లుప్తంగా


హోమ్ ఓటింగ్ ప్రారంభం



మల్లవరంలంకలో ఓటు వేస్తున్న వికలాంగురాలు

నరసాపురం రూరల్: మండలంలో హోం వోటింగ్ ప‌క్రియ శనివారం ప్రారంభమైంది. ఫారం–12డీ ద్వారా హోం ఓటింగ్‌కు దరఖాస్తు చేసుకున్న ఓటర్లు ఇంటికి ఎన్నికల యంత్రాంగం వెళ్లి ఓట్లు వేయించుకున్నారు. 85 ఏళ్లు నిండిన వృద్ధులు, వికలాంగులు, అనారోగ్యంతో బాధపడుతూ మంచానికే పరిమితమైన వారికి హోం ఓటింగ్‌కు అవకాశం ఇచ్చారు. దీంతో పీఓ, ఏపీఓ, పోలీసు సిబ్బంది సహకారంతో దరఖాస్తు చేసుకున్న వాళ్ల ఇంటికి వెళ్లి ఓటు హక్కును వినియోగించుకునే అవకాశాన్ని కల్పించారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి అచ్యుత్‌అంబరీష్, జిల్లా కలెక్టర్‌తో కలిసి రుస్తుంబాద గ్రామంలో జరిగిన హోం ఓటింగ్ ప‌క్రియను పరిశీలించారు. నరసాపురం పట్టణంలో రెండు టీంలు, నరసాపురం మండలంలో రెండు టీంలు ఈ ఎన్నికల నిర్వహణ ప‌క్రియలో పాల్గొన్నాయి.

వేములదీవి వెంకన్నకు ప్రత్యేక పూజలు



నరసాపురం రూరల్ : మండలంలోని కాపులకొడప లో ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామిని వైభవ వేంకటేశ్వరునిగా పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ పూజారి పెద్దింటి అరుణ్‌కుమార్ ఆచార్యులు ఆధ్వర్యంలో వైదిక కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు స్వామి వారి దర్శనానికి అనుమతించారు. అనంతరం ఆలయ ఆవరణలో అన్న సమారాధన నిర్వహించారు.

ఓటమి భయంతో దుష్ప్రచారాలు

పెనుగొండ: కూటమిలో ఓటమి భయం పట్టుకుందని, అందుకే దుష్ప్రచారాలకు తెరతీశారని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ ఆచంట నియోజకవర్గ అభ్యర్థి చెరుకువాడ శ్రీరంగనాథరాజు విమర్శించారు. శనివారం పెనుగొండ మండలం సిద్ధాంతంలో ఎన్నికల శంఖారావంలో భాగంగా ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. సంక్షేమం, అభివృద్ధితో ప్రజల మనస్సులో వైఎస్సార్ సీపీపై మక్కువ రోజురోజుకు పెరుగుతుందన్నారు. దీంతో కూటమి అభ్యర్థులు ఓటమి అంచులకు చేరుకున్నారన్నారు. ఓటమిని ముందుగానే గ్రహించి జీర్ణించుకోలేక అదిగో అవినీతి, ఇదిగో అవినీతి అంటూ కుయుక్తులు పన్నుతున్నారని మండిపడ్డారు. వారు ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలితం ఉండదన్నారు. ప్రజలకు ఎవరు అవినీతి పరులో తెలుసునన్నారు. ఐదేళ్లలో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేశామన్నారు. సచివాలయ భవనాలు, రహదారులు, డ్రెయినేజీల నిర్మాణాలు చేపట్టామన్నారు. పలు ప్రాంతాల్లో కమ్యూనిటీ భవనాలు నిర్మించామని స్పష్టం చేశారు. సంక్షేమ లబ్ధి పొందిన ప్రతి ఒక్కరూ రెండు ఓట్లూ ఫ్యాన్ గుర్తుకే వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరావు, జెడ్పీటీసీ సభ్యురాలు పోడూరి గోవర్ధన రామయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి దంపనబోయిన బాబూరావు, ఎంపీటీసీ సభ్యులు చిన్నం ఏడుకొండలు, గుత్తుల సత్యవతి రాముడు, మండల కన్వీనరు నల్లిమిల్లి బాబిరెడ్డి, ఎస్సీ సెల్ కన్వీనరు పలివెల శ్రీను, గ్రామ అధ్యక్షుడు జుత్తిగ దామోదరరావు, దేవస్థానం చైర్మన్ బోళ్ల బుజ్జి, కార్యదర్శి రొక్కాల ధనరాజు, కుడిపూడి సూరిపండు, చిక్కాల చిన్న, కంఠంశెట్టి నాని, నక్కా కృష్ణ, నక్కా సూర్యనారాయణ, రొక్కాల సామ్యూల్, మాకా కొండయ్య, నూకపెయ్య సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.



సిద్ధాంతంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు



సిద్ధాంతంలో దివ్యాంగుడి సమస్య తెలుసుకుంటున్న శ్రీరంగనాథరాజు

అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తా

పాలకొల్లు అర్బన్: పాలకొల్లు నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తానని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) హామీ ఓటర్లకు ఇచ్చారు. పాలకొల్లు మండలంలోని పలు గ్రామాల్లో శనివారం గుడాల గోపి రోడ్ షో నిర్వహించి ఓటర్లను కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా లంకలకోడేరులో ఆయన విలేకరులతో మాట్లాడారు. గ్రామ గ్రామాన ఓటర్ల నుంచి తనకు అనూహ్య స్పందన లభిస్తుందన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాల హామీలను నూరుశాతం అమలు చేయడమే దీనికి ప్రధాన కారణమన్నారు. ప్రజా స్పందన చూస్తుంటే వైనాట్ 175/175 నూరుశాతం సాధిస్తామని నమ్మకం కలుగుతుందన్నారు. అలాగే రాబోయే 5 ఏళ్లలో నవరత్నాలను కొనసాగిస్తామని సీఎం జగన్ హామీ ఇవ్వడంతో ప్రజలంతా విశ్వాసంతో ఉన్నారని చెప్పారు. 2014లో కూటమి తరపున చంద్రబాబు ఇచ్చిన హామీలను నెరవేర్చలేకపోయారన్నారు. దీంతో చంద్రబాబును ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు.

మైండ్ గేమ్ ఆడుతున్న ఎమ్మెల్యే నిమ్మల

పాలకొల్లు నియోజకవర్గంలో తన విజయం ఖాయమని తేలడంతో ఎమ్మెల్యే నిమ్మల మైండ్ గేమ్ ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తన సామాజిక వర్గంతో కుల రాజకీయాలను రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. నీతి, నిజాయితీగా రాజకీయాలు చేయాలే తప్ప ఫేక్ ఆడియోలు సృష్టించి తన సామాజిక వర్గాలను రెండు గ్రూపులుగా విడదీయాలనుకోవడం సిగ్గుచేటన్నారు.

రోడ్ షో సాగిందిలా...

తిల్లపూడి, శివదేవునిచిక్కాల, బల్లిపాడు, బల్లిపాడుగరువు, జొన్నలగరువు, పాలమూరు, గవరపేట, లంకలకోడేరు, దగ్గులూరు గ్రామాల్లో రోడ్డు షో నిర్వహించారు. ఉదయం 9 గంటలకు ప్రారంభించి రోడ్‌షో రాత్రి 10 గంటల వరకు సాగింది. ర్యాలీలో ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్, టీటీడీ పాలక మండలి సభ్యులు మేకా శేషుబాబు, జెడ్పీటీసీ సభ్యుడు నడపన గోవిందరాజుల నాయుడు, చింతలపూడి పార్టీ పరిశీలకుడు గుణ్ణం నాగబాబు, వైస్ ఎంపీపీలు యన్నాబత్తుల నాగేశ్వరరావు, పడవల సునీల్‌బాబు, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు కుంచిలపల్లి వినిస్టన్‌బాబు, గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేటి సూర్యనారాయణ, పార్టీ మండల కన్వీనర్ విప్పర్తి ప్రభాకరరావు, గౌరవాధ్యక్షుడు ఎం.మైఖేల్‌రాజు, సర్పంచ్‌లు నడపన శ్రీనివాసరావు, దిడ్ల మణివజ్రం, విశ్వనాథం కనకభద్రం, భూపతిరాజు గోపాలకృష్ణంరాజు, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ తండా ఇస్సాక్‌రాజు, మేడిది శ్రీనివాస్, నడపన తాతాజీ, నడపన కృష్ణమూర్తి, ఆకుల నాగమురళి తదితరులు పాల్గొన్నారు.



తిల్లపూడిలో మోటార్ సైకిల్ ర్యాలీ ప్రారంభిస్తున్న వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల గోపి, చిత్రంలో ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్



తిల్లపూడిపాలెంలో రైతుల ధాన్యం మాసూళ్ల వద్ద వడ్ల బస్తాను ఎత్తుకున్న గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)

రేపటి నుంచి ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్

పెనుగొండ: ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న సిబ్బందికి, అనుబంధ కార్యాకలాపాల్లో విధులు నిర్వహిస్తున్న వారికి ఈ నెల 6, 7 తేదీల్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే అవకాశం కల్పించామని ఆచంట నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వి.స్వామి నాయుడు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 10 గంటల నుంచి ఆచంట ఎంవీఆర్ ఉన్నత పాఠశాలలో 6 గదుల్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటింగ్ జరుగుతుందన్నారు. పోటీలో ఉన్న అభ్యర్థులు తరఫున ప్రతి గదికీ ఓ ఏజెంట్‌ను నియమించుకోవచ్చునన్నారు. ఏజెంట్ ఫారం–10 ధ్రువీకరణ ద్వారా హాజరుకావాల్సి ఉంటుందన్నారు. నియోజకవర్గానికి 1186 మందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓట్లు వేయడానికి అవకాశం ఉందన్నారు. అవి కాక రాష్ట్రంలోని 27 నియోజకవర్గాల్లో ఓట్లు ఉండి, ఈ నియోజకవర్గంలో పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకొన్న 174 మందికి, ఆయా నియోజకవర్గా లకు చెందిన 174 బ్యాలెట్‌లతో ఇక్కడా అవకాశం కల్పించామన్నారు. 119 మంది అత్యవసర సర్వీసులకు చెందినవారు ఓటు వేయనున్నారన్నారు. 6న తొలుత ప్రిసైడింగ్ అధికారులకు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు, 7న సెక్టార్ అధికారులకు, మైక్రో అబ్జర్వర్లకు, బీఎల్ఓ, ఎస్ఎస్ఎస్, ఎన్‌సీసీ, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఇతరులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే సౌకర్యం కల్పించామన్నారు. పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం వినియోగించుకోని ఉద్యోగులకు మే 13న జరిగే పోలింగ్‌లో ఓటు వేసే అవకాశం ఉండదన్నారు. స్కూల్‌కి 100 మీటర్ల వరకూ ప్రచారం నిషిద్ధమని, మీడియాకు ఎలాంటి ఇంటర్వ్యూలు ఇవ్వకూడదని స్పష్టం చేశారు.

ఘనంగా దాసరి జయంతి

పాలకొల్లు సెంట్రల్: సినీ దిగ్గజం దర్శకరత్న డాక్టర్ దాసరి నారాయణరావు 77వ జయంతి కార్యక్రమం శనివారం స్థానిక గాంధీబొమ్మల సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు. పట్టణ నటీనట సమాఖ్య ఆధ్వర్యంలో దాసరి నారాయణరావు జయంతి సందర్భంగా ఆయన (ఎన్నికల కోడ్ సందర్భంగా మూసివేసిన విగ్రహం) విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నటీనట సమాఖ్య సభ్యులు దాసరి నారాయణరావు సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నటీనట సమాఖ్య సభ్యులు వంగా నరసింహారావు, యర్రంశెట్టి వెంకటరత్నం, కత్తుల రామ్మోహనరావు, గుడాల హరిబాబు, పుత్సల నాగలింగేశ్వరరావు, మండెల సత్యనారాయణ, విస్సా సుబ్బారావు, రాయి సూరిబాబు, పశ్యావుల రవికుమర్ పాల్గొన్నారు.

జగన్ అంటే నమ్మకం..చంద్రబాబు అంటే మోసం



అడవిపాలెంలో ప్రచారం చేస్తున్న గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి), భార్య మంగతాయారు



ఇలపర్రులో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు



శంభునిపేటలో ఇంటింటి ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

యలమంచిలి: జగన్ మాట ఇచ్చారంటే అది అమలవుతుందనేది నమ్మకమైతే..చంద్రబాబు చెప్పాడంటే అది తప్పనిసరిగా మోసమవుతుందనేది నిరూపణ అయ్యిందని పాలకొల్లు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) చెప్పారు. మండలంలోని అడవిపాలెం గ్రామంలో శనివారం ఆయన తన భార్య మంగతాయారుతో కలసి ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలసి ఓట్లు అభ్యర్థించారు. పేదల సంక్షేమమే పరమావధిగా పాలన సాగించిన సంక్షేమ పథకాల రథసారథి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలంతా తమ ఓట్లతో ఆశీర్వదించాలని గోపి కోరారు. గత ఎన్నికల సమయంలో నవరత్నాల పేరిట ఇచ్చిన వాగ్దానాలనే కాకుండా ఇవ్వని వాగ్దానాలను కూడా అమలు చేసిన ఘనత జగనన్నది అన్నారు. మళ్లీ ఈ సంక్షేమ పథకాలన్నీ వలంటీర్ల ద్వారా మళ్లీ మీకు చేరువ కావాలంటే ఫ్యాన్ గుర్తుపై రెండు బటన్‌లు నొక్కి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా గూడూరి ఉమాబాలను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిలువూరి కుమార దత్తాత్రేయవర్మ, వైఎస్సార్ సీపీ అడవిపాలెం గ్రామ కమిటీ గౌరవ అధ్యక్షుడు తోట రామకృష్ణ, అధ్యక్షుడు బుంగ జయరాజు, నాయకులు సిర్రా నాగరాజు, మల్లుల రామారావు, బుట్టా పెద్దిరాజు, తంగెళ్ల సంజయరావు, బొలిశెట్టి గణపతి, బొలిశెట్టి రామయ్య, దొంగ సుబ్బారావు, బోనం పరమేశ్వరరావు, బోనం శ్రీరామ్, ఉన్నమట్ల నరేష్, సిర్రా సురేష్, వైవీ రెడ్డి, విస్సా అప్పారావు, గంజి నరసింహారావు, నాగ శివరామకృష్ణ, కడలి శ్రీనివాస్, పితాని బోస్, పెద కాపు తదితరులు పాల్గొన్నారు.

పెనుగొండలో..

పెనుగొండ: గెలుపు ధీమాతో వైఎస్సార్ సీపీ ప్రచారాన్ని శనివారం మరింత జోరు పెంచింది. పెనుగొండ, ఆచంట మండలాల్లో పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారంలో జోరుగా పాల్గొంటున్నారు. ఓటమి భయం పట్టుకొన్న కూటమి నాయకులు చేస్తున్న దుష్ప్రచారాలను తిప్పి కొడుతున్నారు. ఇంటింటికి వెళ్లి అవ్వాతాతలకు చంద్రబాబు చేసిన దుర్మార్గాన్ని ఎండగడుతున్నారు. రాబోయే ఎన్నికల్లో నర్సాపురం పార్లమెంటు వైఎస్సార్ సీపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల, ఆచంట అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి చెరుకువాడ శ్రీరంగనాథరాజు గెలుపునకు రెండు ఓట్లూ ఫ్యాన్ గుర్తుపై వేయాలంటూ విజ్ఞప్తి చేశారు.

శంభునిపేటలో...

పాలకొల్లు అర్బన్: నవరత్నాల పథకాల ద్వారా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని వైఎస్సార్ సీపీ మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి మద్దా చంద్రకళ కోరారు. పాలకొల్లు పట్టణం శంభునిపేటలో శనివారం వైఎస్సార్ సీపీ అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)కి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఓటర్లను కలిసి ఫ్యాన్ గుర్తు కరపత్రాన్ని అందజేసి రెండు ఓట్లు ఫ్యాన్‌కి వేయాలని కోరారు. వార్డు ఇన్‌చార్జ్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు కోట రత్నరాజు, పార్టీ నాయకులు పైలా రాజశ్రీ, బోడగిరి రమేష్, మెడవల రాజా, ఉండ్రాజవరపు రవి, ప్రత్తిపాటి కుమారి, మారుమూడి సుధారాణి, వింజరపు దివ్య పాల్గొన్నారు.

'పది'లో ప్రతిభ చూపిన విద్యార్థులకు సత్కారం



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న కమిషనర్ సారథి

పాలకొల్లు సెంట్రల్: ప్రతి విద్యార్థిలో కృషి, పట్టుదల, ఓర్పు, సహనం, క్రమశిక్షణ ఉంటే సాధించలేనిదంటూ ఏది ఉండదని మునిసిపల్ కమిషనర్ విజయ సారధి అన్నారు. ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శనివారం బహుమతులు అందజేశారు. కమిషనర్ విజయసారథి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు ప్రత్యేక తర్ఫీదునివ్వడంతో విద్యార్థుల్లో మంచి ఉత్తీర్ణత శాతం వచ్చిందన్నారు. ఈ సందర్భంగా పి.హర్షిణి 585, కె.జాహ్నవి 584, పి.సౌజన్య 579 మార్కులు సాధించిన పట్టణ బీవీఆర్ఎం మునిసిపల్ బాలికోన్నత పాఠశాల ముగ్గురు విద్యార్థినులకు ఒక్కొక్కరికి రూ. 2 వేలు చొప్పున వసుధ ఫౌండేషన్ నగదు బహుమతి అందజేశారు. వసుధ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక హనుమాన్ కాలనీ సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో వసుధ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్పోకెన్ ఇంగ్లీష్ సమ్మర్ క్యాంపు ఏర్పాటుచేయనున్నట్లు ఫౌండేషన్ సభ్యులు పి.బుద్ధరాజు తెలిపారు. ఏప్రిల్ 25 నుంచి ఈ సమ్మర్ క్యాంపు మొదలైందన్నారు. మే 8వ తేది వరకూ ఈ క్యాంపు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతిరాజు, ఆర్ విష్ణుమూర్తి, ప్రిన్సిపాల్ సూర్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.